https://teluguislam.net



# సమాధి శిక్ష తీవ్రత

## 66వ అంశం :

దైవప్రవక్త (సల్లం) సమాధి అంచు మీద కూర్చొని ఎంతగా విలపించారంటే ఆయన కన్నీటితో మట్టి తడిచిపోయింది.

عَنِ الْبَرَاءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : كُنَّا مَعَ رَسُوْلِ اللّٰهِ ﷺ فِيْ جَنَازَةٍ ، فَجَلَسَ عَلٰى شَفِيْرِ الْقَبْرِ ، فَبَكٰى حَتّٰى بَلَّ الثَّرٰى ، ثُمَّ قَالَ (( يَا اِخْوَانِيْ لِمِثْلِ هٰذَا فَاَعِدُّوْا )) رَوَاهُ ابْنُ مَاجَةَ (حسن)

హజ్రత్ బరా (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒక జనాజాలో పాల్గొన్నాం. అప్పుడు ఆయన సమాధి అంచు మీద కూర్చొని విలపించసాగారు. ఆయన కన్నీటితో క్రింద ఉన్న మట్టి కూడా తడిచిపోయింది. తర్వాత ఆయన "సోదరులారా! దీనికోసం సన్నాహాలు చేసుకోండి" అని అన్నారు. (ఇబ్నెమాజా-హసన్)[1]

## 67వ అంశం :

సమాధుల్లో ప్రజలు దజ్జాల్ ఉపద్రవంలో మాదిరిగా పరీక్షించబడతారు.

عَنْ اَسْمَاءَ بِنْتِ اَبِيْ بَكْرٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ(( وَ لَقَدْ اُوْحِيَ اِلَيَّ اَنَّكُمْ تُفْتَنُوْنَ فِي الْقُبُوْرِ مِثْلَ اَوْ قَرِيْبًا مِنْ فِتْنَةِ الدَّجَّالِ)) ، لَا اَدْرِيْ اَيَّتُهُمَا قَالَتْ اَسْمَاءُ رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ అస్మా బిన్తె అబూ బక్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : మీరు సమాధుల్లో దజ్జాల్ ఉపద్రవంలో మాదిరిగా లేక ఇంచుమించు అలాగే పరీక్షించబడతారని నాకు వహీ ద్వారా తెలియజేయబడింది.

అనస్ (రజి) ఇలా అంటున్నారు: అస్మా బిన్తె అబూ బక్ర్ దజ్జాల్ ఉపద్రవం అన్నారో లేక ఇంచుమించు అలాంటిది అన్నారో నాకు గుర్తులేదు. (బుఖారీ)[2]

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا اَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَسْتَعِيْذُ مِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ فِتْنَةِ الدَّجَّالِ وَقَالَ(( اِنَّكُمْ تُفْتَنُوْنَ فِيْ قُبُوْرِكُمْ.)) رَوَاهُ النَّسَائِيُّ (صحيح)

1) కితాబుజ్జుహద్ బాబుల్ హుజ్‌ని వల్‌బుకా (2/3383)
2)అబ్‌వాబుల్ కుసూఫ్ బాబు సలాతున్నిసాయి మఅర్రిజాలి ఫిల్‌కుసూఫి

https://teluguislam.net



హజ్రత్ ఆయిషా (రజి-అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సమాధి శిక్ష మరియు మసీహుద్దజ్జాల్ ఉపద్రవం నుంచి శరణు వేడుకునేవారు. "మీరు సమాధుల్లో పరీక్షించబడతారు" అని అనేవారు. (నసాయి-సహీహ్)[1]

## 68వ అంశం :

దైవప్రవక్త (సల్లం) సమాధి శిక్ష నుంచి శరణు వేడుకున్నారు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنَّهَا قَالَتْ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( اَللّٰهُمَّ رَبَّ جِبْرَائِيْلَ وَمِيْكَائِيْلَ وَرَبَّ إِسْرَافِيْلَ اَعُوْذُبِكَ مِنْ حَرِّ النَّارِ وَمِنْ عَذَابِ الْقَبْرِ )) رَوَاهُ النَّسَائِىُّ (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించారు: "అల్లాహుమ్మ రబ్బ జిబ్రాయీల వ మీకాయీల వ రబ్బ ఇస్రాఫీల అవూజు బిక మిన్ హర్రిన్నారి వమిన్ అజాబిల్ ఖబ్రి". ఓ అల్లాహ్! జిబ్రయీల్, మికాయీల్, ఇస్రాఫీల్ దూతల ప్రభువా! అగ్ని వేడి నుంచి, సమాధి యాతన నుంచి నేను శరణు వేడుకుంటున్నాను. (నసాయి-సహీహ్)[2]

## 69వ అంశం :

ప్రజలు గనక సమాధి శిక్ష చూస్తే సమాధుల్లో శవాలను పూడ్చి పెట్టటం మానేస్తారు.

عَنْ اَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ النَّبِيَّ ﷺ قَالَ (( لَوْ لَا اَنْ لَّا تَدَافَنُوْا لَدَعَوْتُ اللّٰهَ اَنْ يُّسْمِعَكُمْ مِنْ عَذَابِ الْقَبْرِ )) رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "మీరు శవాలను పూడ్చిపెట్టటం మానేస్తారేమోనన్న భయం గనక లేకుంటే సమాధి (శిక్షకు సంబంధించిన శబ్దాలు) మీకు కూడా వినిపించమని నేను అల్లాహ్ను ప్రార్థించి ఉండేవాణ్ణి". (ముస్లిం)[3]

## 70వ అంశం :

ప్రజలు గనక సమాధి శిక్ష చూస్తే తక్కువగా నవ్వుతారు ఎక్కువగా ఏడుస్తారు. భార్యలతో కలవటం కూడా మర్చిపోతారు. జనవాసాలు వదలిపెట్టి అడవుల్లో ఎడారుల్లోకి పోయి ఉంటారు.

---

1) కితాబుల్ జనాయెజ్ బాబుత్తఅవ్వుజు మిన్ అజాబిల్ ఖబ్రి (2/1951)

2) కితాబుల్ ఇస్తిఆజతి బాబుల్ ఇస్తిఆజతి మిన్ హర్రిన్నారి. (3/5092)

3) కితాబుల్ జన్నతి వ సిఫతు నయీమిహా బాబు అర్జిల్ మఖ అది అలల్ మయ్యితి

https://teluguislam.net



عَنْ اَبِیْ ذَرٍّ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ :رَسُوْلُ اللّٰهِ ﷺ ((اِنِّیْ اَرٰی مَا لَا تَرَوْنَ ، وَ اَسْمَعُ مَا لَا تَسْمَعُوْنَ ، اِنَّ السَّمَاءَ اَطَّتْ وَ حَقَّ لَهَا اَنْ تَئِطَّ مَا فِیْهَا مَوْضِعُ اَرْبَعِ اَصَابِعَ اِلَّا وَ مَلَكٌ وَاضِعٌ جَبْهَتَهُ سَاجِدًا لِلّٰهِ وَ اللّٰهِ ! لَوْ تَعْلَمُوْنَ مَا اَعْلَمُ ، لَضَحِكْتُمْ قَلِیْلًا وَ لَبَكَیْتُمْ كَثِیْرًا وَ مَا تَلَذَّذْتُمْ بِالنِّسَاءِ عَلَی الْفُرُشَاتِ . وَ لَخَرَجْتُمْ اِلَی الصُّعُدَاتِ تَجْاَرُوْنَ اِلَی اللّٰهِ )) قَالَ اَبُوْ ذَرٍّ رَضِیَ اللّٰهُ عَنْهُ وَاللّٰهِ ! لَوَدِدْتُ اَنِّیْ كُنْتُ شَجَرَةً تُعْضَدُ . رَوَاهُ ابْنُ مَاجَةَ (1) (حسن)

హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు చూడలేని విషయాలు నేను చూస్తున్నాను. ఆకాశం కిక్కిరిసిపోతోంది. కిక్కిరిసిపోక తప్పదు కూడాను! (ఎందుకంటే) అక్కడ నాలుగు అంగుళాల ఖాళీ స్థలమయినా లేకుండా ప్రతిచోటా దైవదూతలు తమ నుదుటితో దైవానికి సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నారు. దైవసాక్షి! నాకు తెలిసిన విషయాలు గనక మీకు తెలిస్తే మీరు తక్కువగా నవ్వుతారు. ఎక్కువగా ఏడుస్తారు. (అంతేకాదు) మీరు మీ భార్యల ద్వారా పొందే పడక సుఖాన్ని కూడా విడిచి పెడతారు. దేవుణ్ణి వేడుకుంటూ (కొండలు, అడవుల) మార్గాల్లో బయలుదేరుతారు.

(హదీసు ఉల్లేఖకులు) హజ్రత్ అబూజర్ (రజి) "నేనొక చెట్టునై ఉండి దాన్ని కోయటం జరిగితే బాగుండు!" అని కోరుకున్నారు. (ఇబ్నెమాజా-హసన్)1

## 71వ అంశం :

సమాధి కంటే ఎక్కువ కఠినమైన భయాందోళనకరమైన ప్రదేశం మరొకటి లేదు.

عَنْ عُثْمَانَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( مَا رَاَیْتُ مَنْظَرًا قَطُّ اِلَّا وَ الْقَبْرُ اَفْظَعُ مِنْهُ )) رَوَاهُ التِّرْمِذِیُّ (حسن)

హజ్రత్ ఉస్మాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నేను సమాధి కంటే ఎక్కువ కఠినమైన భయాందోళనకరమైన ప్రదేశం మరొకటి చూడలేదు. (తిర్మిజీ - హసన్)[2]

---

1) కితాబుజ్జుహద్, బాబుల్ హుజ్ని వల్ బుకా (2/3378)
2) అబ్వాబుజ్జుహద్, బాబు మా జాఅఫీ ఫిజాఅతిల్ ఖబ్రి...(2/1877)